PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

శనివారం 04-04-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 211 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083



## అమరావతికి చట్టబద్ధతకు థాంక్స్

### అమరావతికి చట్టబద్ధతకు థాంక్స్

### ప్రధాని మోడీని కలిసి లోకేశ్ కృతజ్ఞతలు

అమరావతికి చట్టబద్ధత బిల్లుకు బుధవారం లోక్‌సభ ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. ఈ బిల్లుకు లోక్‌సభలో ఏకగ్రీవ ఆమోదం లభించింది. వైసీపీ మినహా మిగిలిన పార్టీలు బిల్లుకు మద్దతు తెలిపాయి. గురువారం బిల్లును రాజ్యసభలో ప్రవేశ పెట్టారు. హోంశాఖ సహాయమంత్రి నిత్యానందరాయ్ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టారు. ఈ క్రమంలో అమరావతికి చట్టబద్ధత బిల్లును పేజి 2లో ▶

## మరోమారు స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు



2లో..

## కాళేశ్వరంపై రాజ్యసభలో కిషన్‌రెడ్డి, సురేశ్‌రెడ్డిల వాగ్వాదం



## అమరావతికి చట్టబద్ధత బిల్లు.. రైతుల విజయం: ఎంపీ రేణుకాచౌదరి



# రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు

### సభల్లో సిఎం రేవంత్ సందేశం విడుదల

ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా రాష్ట్రమంతటా గ్రామ సభలు జరుగుతున్నాయి . సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు సందేశం అందించారు. గ్రామ సభల్లో అధికారులు ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపిస్తారు. ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించి రెండు సంవత్సరాల మూడునెలలు పూర్తయ్యింది. ఆర్థిక సవాళ్లను అధిగమిస్తూ, గత పాలకుల తప్పిదాలను సరిచేస్తూ... సంక్షేమం, అభివృద్ధి విషయంలో రాజీపడకుండా మన ప్రభుత్వం పని చేస్తోంది. మేం పాలకులం కాదు... సేవకులం అన్న భావనతో ప్రజల ఆకాంక్షలు, అవసరాలే కేంద్ర బిందువుగా నిత్యం శ్రమిస్తున్నాం. ప్రతి నిర్ణయంలో ప్రజల మేలు, సామాజిక బాధ్యత, రాష్ట్ర భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుంటున్నాం. ఉప ఎన్నికలు, పంచాయతీ ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికల్లో వరుస విజయాలతో ప్రజా పాలనకు మీ ఆమోదం, మద్ధతు ప్రకటించారు. మీరు ఇచ్చిన ఈ ఫలితాలు మా బాధ్యతను మరింత పెంచాయి. ప్రభుత్వ పథకాలు అంటే కాగితాలపై కాదు... ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు తేవాలన్నది మా సంకల్పం. ఆ ఉద్దేశంతోనే 'ప్రజాపాలన– ప్రగతిప్రణాళిక' పేరుతో కార్యక్రమాన్ని ప్రారంభించాం. మార్చి 6 నుండి 99 రోజుల పాటు, గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు, అన్ని శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమం ఒక ఉద్యమంలా సాగాలి. ఊరు వాడ సమస్యల పరిష్కారమే పరమావధిగా ప్రతి అధికారి పని చేయాలి. వేగంగా ఫైళ్ల క్లియరెన్స్, ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశుభ్రత, నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలి.



## 'అమరావతి బిల్లు' కు రాజ్యసభ ఆమోదం



దిల్లీ: ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టపరమైన భరోసా కల్పిస్తూ ప్రవేశపెట్టిన ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టసవరణ బిల్లుకు రాజ్యసభలోనూ ఆమోదం లభించింది. మూజువాణి ఓటుతో బిల్లుకు రాజ్యసభ ఆమోదం తెలిపింది. అంతకుముందు కేంద్ర హోంశాఖ సహాయమంత్రి నిత్యానందరాయ్ ఈ బిల్లును ప్రవేశపెట్టారు. ఎంపీ రేణుకా చౌదరి చర్చ ప్రారంభించారు. బిల్లుపై చర్చ సమయంలో వైకాపా వాకౌట్ చేసింది. ఇప్పటికే అమరావతి చట్టబద్ధత బిల్లును లోక్‌సభ ఆమోదించిన సంగతి తెలిసిందే. పేజి 2లో ▶

## పోలవరం ప్రాజెక్టు కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తి



అమరావతి: పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో అత్యంత కీలకమైన డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తయింది. గత ప్రభుత్వం నిర్వాకంతో డయాఫ్రం వాల్ దెబ్బతిని, రూ.440 కోట్ల మేర ప్రజాధనం వృథా అయ్యింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. నిపుణుల సూచనలతో రూ.900 కోట్లతో మరో డయాఫ్రం వాల్ నిర్మించింది. గతేడాది జనవరి 18న పనులు ప్రారంభించి.. రికార్డు స్థాయిలో 440 రోజుల్లో 1,372 మీటర్ల పొడవైన కొత్త డయాఫ్రం వాల్ నిర్మించింది. ఈ పనులు పూర్తికావడంతో మంత్రి నిమ్మల రామానాయుడు ఇంజినీర్లను సన్మానించారు. పోలవరం ప్రాజెక్టు వద్ద స్వీట్లు పంచారు. పేజి 2లో ▶

## సమీకృత భూభారతి పోర్టల్‌ను ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి

హైదరాబాద్: రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేసి చూపిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పునరుద్ఘాటించారు. భూ క్రయవిక్రయాల్లో అక్రమాలకు చెక్ పెట్టేందుకు రూపొందించిన 'సమీకృత భూభారతి' పోర్టల్‌ను రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలం విఠాయిపల్లిలో ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే ప్రజాప్రభుత్వమిది అని అన్నారు. ఈ నెలాఖరులో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక జరుగుతుందని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం నిరంతరం కొనసాగుతుందని చెప్పారు.



## గ్రూప్-1 నియామకాల్లో జోక్యానికి 'సుప్రీం' నిరాకరణ





## మోదీ సంకల్పం సాకారానికి వికసిత్ ఆంధ్ర నిర్మాణం ఆవశ్యకం: లక్ష్మణ్

దిల్లీ: రాజధాని కోసం 29 వేల మంది రైతులు 33 వేల ఎకరాలు ఇచ్చారని భాజపా రాజ్యసభ ఎంపీ కె.లక్ష్మణ్ అన్నారు. భవ్య రాజధాని సాకారం కోసం ఏపీ ప్రజలు కలలు కన్నారని చెప్పారు. ప్రధాని మోదీ వికసిత్ భారత్ సంకల్పం సాకారమయ్యేందుకు వికసిత్ ఆంధ్ర నిర్మాణం ఆవశ్యకమని తెలిపారు. అమరావతి చట్టబద్ధత బిల్లుపై రాజ్యసభలో చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. వికసిత్ ఆంధ్రప్రదేశ్ కోసం వికసిత్ రాజధాని అవసరముందని అన్నారు. పేజి 2లో ▶

## పవిత్ర భూమిలో రాజధాని వర్ధిల్లుతుంది: ఆర్. కృష్ణయ్య

దిల్లీ: ఏపీ రాజధానిగా అమరావతికి పూర్తి మద్దతు ఇస్తున్నట్లు భాజపా రాజ్యసభ ఎంపీ ఆర్.కృష్ణయ్య స్పష్టం చేశారు. ఏపీకి మధ్యలో అమరావతి ఉంటుందని, పాలనాపరంగా సౌలభ్యంగా ఉంటుందని చెప్పారు. అమరావతికి చట్టబద్ధత బిల్లుపై రాజ్యసభలో చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేజి 2లో ▶



# అజేయమైన శక్తిగా అమరావతి ఆవిర్భావం



### కుట్రలు, కుతంత్రాలకు ఇక చెక్ పడినట్లే

### అమరావతి బిల్లుపై పవన్ హర్షం

ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు రాజ్యసభలోనూ ఆమోదం పొందడం పట్ల డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. గత కొన్నెళ్లుగా రాజధాని ఉనికిపై సాగిన కుట్రలు, అపోహలు, న్యాయపరమైన చిక్కులన్నింటినీ అధిగమించి.. నేడు పార్లమెంట్ సాక్షిగా అమరావతి అజేయమైన శక్తిగా అవతరించిందని చెప్పారు. అమరావతి ఇక అజేయమని, అభివృద్ధి పథంలో దూసుకుపోతుంది. అమరావతి అభివృద్ధికి బలమైన తోడ్పాటు అందిస్తూ, చట్టబద్ధత బిల్లును విజయవంతంగా ముందుకు తీసుకెళ్లిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకి ప్రత్యేక ధన్యవాదాలు'. పేజి 2లో ▶

# సంపాదకీయం

## ఈ భారతీయులూ 'లెక్క'లోకి వచ్చేనా?

వ్యవస్థాగత వివక్షలకు అతి దారుణంగా లోనవుతున్న వారు డీనోటిఫైడ్ ట్రైబ్స్ (విముక్త జాతులు-- డీఎన్‌టీ), నొమాడిక్ ట్రైబ్స్ (సంచార తెగలు--ఎన్‌టీ), సెమీ నొమాడిక్ కమ్యూనిటీస్ (అర్ధ సంచార సామాజికులు -- ఎస్‌ఎన్‌టీ) అనడంలో సందేహం లేదు. మరి, స్వతంత్ర భారతదేశ ప్రప్రథమ పూర్తిస్థాయి 'కుల గణన' ఈ వర్గాల వారికి న్యాయం చేస్తుందా? ఇంతవరకు అలాంటి ఆశావహ సంకేతాలు ఏవీ కానరావడం లేదు. 17 సంవత్సరాల జాప్యంతో జనాభాగణన--2027ను నిర్వహిస్తున్న భారత రిజిస్ట్రార్ జనరల్ డీఎన్‌టీ/ఎన్‌టీలను 'కుల గణన'లో భాగం చేసే విషయమై పెదవి విప్పడం లేదు. ఆ దురదృష్టకర భారతీయులను 'కుల గణన'లో భాగం చేస్తారా అనే ప్రశ్నకు సూటిగా సమాధానమిచ్చేందుకు ప్రభుత్వం నిరాకరిస్తోంది. తమను కులగణనలో చేర్చేలా ప్రభుత్వాన్ని ఒప్పించేందుకు చివరి ప్రయత్నంగా ఆ సామాజికుల ప్రతినిధులు దాఖలు చేసిన ఒక పిటిషన్‌ను దేశ సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. కులగణనలో డీఎన్‌టీ/ఎన్‌టీలను చేర్చే విషయమై భారత రాజ్య వ్యవస్థ చూపుతున్న సౌమ్య వ్యతిరేకత బ్రిటిష్ వలసపాలకులు ఆ వర్గాల పట్ల అనుసరించిన క్రూర విధానాలను కొనసాగించడమేనని నిష్కర్షగా చెప్పక తప్పదు. విముక్త జాతులు, సంచార తెగలకు జరిగిన చారిత్రక అన్యాయం అంతా ఇంతాకాదు. ఆ అన్యాయం ఇప్పటికీ దాదాపుగా అదే రీతిలో కొనసాగుతోందనేది ఒక కఠోర వాస్తవం. ఆ చారిత్రక అన్యాయాన్ని రూపుమాపి, ఆ వర్గాలకు న్యాయం చేసేందుకు సంపూర్ణ కులగణనతో కూడిన జనాభా గణన--2027 ఒక చరిత్రాత్మక అవకాశం కల్పిస్తోంది. మరి ఈ అపూర్వ అవకాశాన్ని సద్వినియోగం చేయకపోవడమంటే భారత రాజ్య వ్యవస్థ ఒక విధ్యుక్త ధర్మనిర్వహణలో తనకుతానుగా విఫలమయినట్టే, సందేహం లేదు.

భారతీయ సమాజంలో పూర్తిగా అట్టడుగు వర్గాలైన డీఎన్‌టీ/ఎన్‌టీల ఉనికి గురించి అత్యధికులకు తెలియనే తెలియదనడం ఎంతమాత్రం సత్యదూరం కాదు. విద్యావంతులైన భారతీయులు దళితుల ఉనికిని గుర్తిస్తారు. గుర్తించక తప్పని పరిస్థితులు ఉన్నాయనేది ఎవరూ కాదనలేని ఒక వాస్తవం. 'గిరిజనుడు' అంటే అడవుల్లో నివసించేవాడనే భావన చాలామందిలో పాదుకుపోయి ఉన్నది. అయితే విముక్త జాతులు (డీనోటిఫైడ్ ట్రైబ్స్) అన్నా సంచార తెగలు, అర్ధ సంచార తెగల వారి విషయమై అత్యధిక భారతీయులకు ప్రాథమిక అవగాహన సైతం లేదని చెప్పక తప్పదు. మన సామాజిక విశ్వంలో బెనర్జీలు, గౌడలు, గోగోయిలు, అయ్యర్లు, అయ్యంగార్‌లు, ఝూలు, మీనన్‌లు, మిశ్రాలు, పట్నాయక్‌లు, రావులు, సింగ్‌లు, తివారీలు లేదా యాదవ్‌లతో నిండిపోయి ఉన్నది. అందులో బెహ్రూపియా, బిర్హోర్, ఫకీర్, గడియా లోహర్లు, జోగీలు, కల్బేలియాలు, కొల్హాటీలు, లంబాడాలు, బంజారాలు, మాల్దారీలు, పెర్నాలు, సాంసీలు, సపేరాలు, గుజ్జర్లు, ఎరుకలు మొదలైనవారికి తావు లేనేలేదు. వారి అస్తిత్వం మన కళ్లకు ఆనదు. అసలు అటువంటివారు మన ధరిత్రిపై నడయాడుతున్నారన్న వాస్తవాన్ని గుర్తించనే గుర్తించం కదా.

పశ్చిమ బెంగాల్‌లోని డీనోటిఫైడ్ ఖేరియా సబర్, లోధా తెగలపై జరుగుతున్న క్రూర, వ్యవస్థీకృత వేధింపులపై రచయిత్రి మహాశ్వేతాదేవి 2007లో రాసిన ఒక వ్యాసం శీర్షిక 'ఙ్ఖవ, ఎబఎఅశ్రీఙ్ఖవ, దీబ్‌ఎష్ట్రవతీవ' వర్తమాన భారతదేశంలోని డీఎన్‌టీ/ఎన్‌టీ సామాజికుల దుస్థితికి అద్దం పడుతోంది. పేదలు, దళితులు, ఎల్‌జీబీటీక్యూలు ఎదుర్కొంటున్న అవస్థలు, అన్యాయాలు అన్నిటికీ లోనవుతున్న ఒకే ఒక్క సామాజికవర్గం ఏదైనా ఉంటే అది డీఎన్‌టీ/ఎన్‌టీలే అనడం అసత్యమేమీ కాదు. పేద ప్రజలకు మాదిరిగానే వారికి విద్యా సదుపాయాలు అందుబాటులో లేవు, ఉపాధి అవకాశాలు మృగ్యం, జీవిత హుందాకు అవసరమైన ప్రాథమిక వసతులు వారికి గగన కుసుమాలే. దళితుల వలే వారు కూడా నానా వివక్షలను, అంటరానితనాన్ని ఎదుర్కొంటున్నారు. ఆదివాసీల మాదిరిగానే ప్రధాన స్రవంతి నుంచి వారూ వెలివేతకు గురయ్యారు. ఎల్‌జీబీటీక్యూ వ్యక్తుల మాదిరిగానే వారూ కళంకితులు. తరతరాలనాటి కళంకాలు వారిని ఎంతకూ వీడడం లేదు. మరింత స్పష్టంగా చెప్పాలంటే అమెరికాకు అక్కడి ఆదిమవాసులు ఎలాంటివారో వర్తమాన భారతదేశానికి విముక్త జాతులు, సంచార తెగలవారు అలాంటివారు.

విముక్త జాతులు, సంచార తెగలు ఆధునికీకరణ బాధితులు. ఔషధ మొక్కలు, సంప్రదాయ చికిత్సలు, పశుపాలన సంబంధిత జ్ఞాన విజ్ఞానాలను, నేత, అల్లికలు తదితర చేతి వృత్తుల నైపుణ్యాలను ఒక తరం నుంచి మరో తరానికి అందిస్తూ వస్తోన్న విశిష్ట సంస్కృతీ సంపన్నులు ఈ తెగలవారు. పారిశ్రామిక నాగరికత వారి జీవనోపాధులను నిర్మూలించింది. ఆధునిక వైజ్ఞానిక పురోగతి వారి జ్ఞానసంపదను తూష్ణీకరించింది. వారి వృత్తి నైపుణ్యాలు అడవిగాచిన వెన్నెల అయిపోయాయి. భారత రాజ్యాంగం ఎనిమిదో షెడ్యూలులో లేని వందలాది భాషల వ్యవహర్తలు వారు. అయితే వారి భాషలు కేవలం 'మాండలికాలు'గా ప్రాధాన్యం కోల్పోయాయి. ఆ మౌఖిక భాషలలోని అపూర్వ జ్ఞానసంపద వ్యర్థమైపోతోంది. ప్రదర్శన కళల్లో నిష్ణాతులు, వ్యాయామ అభ్యాసాలలో ఆరితేరినవారైనప్పటికీ కనీస గుర్తింపులేక అల్లల్లాడిపోతున్నారు. వారికీ దురవస్థలను కల్పించింది 1871 నాటి క్రిమినల్ ట్రైబ్స్ యాక్ట్.. ఆ చట్టం ప్రకారం వారు పుట్టుకతోనే నేరస్థులుగా పరిగణితులు అయ్యారు. అనేక ఆంక్షలకు గురయ్యారు. కన్న ఊళ్ల నుంచి, సొంత కుటుంబాల నుంచి దూరం కావాల్సిన దుస్థితికి లోనయ్యారు. 1952లో ఆ చట్టాన్ని రద్దు చేసినా, తమకు ఆపాదించిన కళంకాల నుంచి ఇప్పటికీ విముక్తి పొందలేకపోతున్నారు. 1871 చట్టం రద్దుతో ఆ చట్టం పరిధిలోని వారందరూ డీనోటిఫై అయ్యారు. హిందీ వ్యక్తీకరణ 'విముక్తి' అనేది ఆ డీనోటిఫికేషన్ స్ఫూర్తిని బాగా ప్రతిబింబిస్తుంది. కొన్ని సంవత్సరాల క్రితం ఈ విముక్త జాతులకు చెందిన కార్యకర్త ఒకరు 'స్వాతంత్ర్యం మీకు 1947లో వచ్చింది, మాకు 1952లో వచ్చింది' అన్నాడు. ఈ దురదృష్టకర భారతీయుల విషయంలో వలసవాద మనస్తత్వాన్ని భారత ప్రభుత్వం ఎప్పుడు పూర్తిగా రూపుమాపుతుంది?

సంచార తెగల సంక్షేమానికి పాలకులు శ్రద్ధ చూపేలా చేయడంలో విధాన నిర్ణేతలు, విద్యావేత్తలు మరెవ్వరికంటే విస్తృత, ప్రభావశీల కృషి చేసిన ఉదాత్తుడు గణేశ్ దేవి. మన సమాజ జీవితంలో ఆ తెగల ఉనికికి ప్రాధాన్యం కానరాకపోవడం యాదృచ్ఛికం కాదని, వలసపాలన కాలం నాటి చట్టాలు, స్వతంత్ర భారత అధికార వ్యవస్థల నిరంతర నిర్లక్ష్యం వల్ల ఆ సామాజికుల దుస్థితి మరింతగా వ్యవస్థీకృతమయిందని భాషావేత్త, రచయిత అయిన గణేశ్ దేవి వాదించారు. అవును, ప్రభుత్వాలు, రాజకీయ పక్షాలు వారిని ఒకే విధంగా ఉపేక్షిస్తున్నాయి. భారత రాజ్య వ్యవస్థ ఆ సామాజికవర్గాల ఉనికిని అంగీకరించేందుకు మొండిగా తిరస్కరిస్తోంది. సంచార తెగలలో కొన్ని షెడ్యూల్డు కులాలుగాను, మరికొన్ని షెడ్యూల్డు తెగలుగాను, ఇంకొన్ని ఓబీసీలు (ఒకే తెగ భిన్న రాష్ట్రాలలో వేర్వేరు జాబితాలలో ఉంటోంది!) గాను గుర్తింపు పొందుతున్నాయి. అయితే చాలా తెగలు ఎక్కడా ఎటువంటి ప్రస్తావనకు నోచుకోవడం లేదు. 'డీనోటిఫికేషన్' జరిగిన దాదాపు 75 సంవత్సరాల తరువాత కూడా డీఎన్‌టీ/ ఎన్‌టీ జనాభా స్థితిగతులపై భారత రాజ్య వ్యవస్థకు సరైన అవగాహన లేదు. ఈ దురదృష్టకర సామాజికవర్గాల వారు దేశ జనాభాలో 8 నుంచి 14 కోట్ల మంది దాకా ఉండవచ్చని మాత్రం తెలుస్తోంది.

కనుకనే డీనోటిఫైడ్, సంచార తెగల వారి సంఘాల, నాయకుల డిమాండ్లు మూడు 'సీ'లతో (జశీస్త్రఅఱఓఖఅఎవ--గుర్తింపు, జఖ్వస్త్రశీతీఅఓ్ఆశీఅ--వర్గీకరణ, జశీబత్‌ఱఅస్త్ర--లెక్కింపు)తో ప్రారంభమవుతున్నాయి. తొట్ట తొలుత ఈ తెగల ఉనికిని అంగీకరించాలి, ఆ తరువాత జనాభా గణనలో వారిని లెక్కించాలి, పిమ్మట ఎస్సీ, ఎస్టీయేతరులుగా వారికి రాజ్యాంగంలో ఒక కొత్త షెడ్యూలును సృష్టించాలి. ఇది, 'నేషనల్ అలయెన్స్ ఆఫ్ నొమాడిక్ అండ్ డీనోటిఫైడ్ ట్రైబ్స్ గ్రూప్' అధ్యక్షుడు దక్షిన్ కుమార్ బజ్‌రంగే డిమాండ్. ఆయన ఈ విషయమై సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కొత్తగా ఏర్పడిన 'డీఎన్‌టీ--ఎన్‌టీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా' సైతం ఇదే విషయాన్ని పునరుద్ఘాటిస్తూ సెన్సస్--2027లో ఈ తెగల వారికి ఒక ప్రత్యేక కాలమ్, ఒక ప్రత్యేక కోడ్ కేటాయించాలని గట్టిగా డిమాండ్ చేస్తోంది.

ఇదేమీ గొంతెమ్మ కోరిక కాదు. అది కచ్చితంగా నెరవేర్చేందుకు సాధ్యమైనదే. భారత రాజ్య వ్యవస్థ పత్రాల భాండాగారమే ఆ డిమాండ్‌ను నెరవేర్చేందుకు తోడ్పడుతుంది. ఒక పథ నిర్దేశక పత్రం-- రెంకే కమిషన్ నివేదిక--2008 గురించి నేను మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

## రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు

మొదటిపేజీ తరువాయి

మహాలక్ష్మి... ఉచిత బస్సుసౌకర్యం, 500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్ళు, మహిళా సాధికారత వంటి పథకాలు అర్హులకు చేరేలా ఈ కార్యక్రమం జరగాలి. తెలంగాణ రైజింగ్ 2047' విజన్ తో ఆర్థికంగానే కాక, అన్నీ రంగాల్లో తెలంగాణను ప్రపంచంలో నెంబర్ వన్ గా నిలపాలన్నది మన సంకల్పం. ఈ సంకల్పంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి. క్యూర్,ప్యూర్, రేర్‌గా రాష్ట్రాన్ని వర్గీకరించుకున్నాం. వాటి పరిధిలో సేవా, తయారీ, వ్యవసాయ రంగాల్లో ప్రపంచానికి ఆదర్శంగా మనం ఎదగాలి. 99 రోజుల కార్యాచరణ ఒక సాధారణ కార్యక్రమం కాదు.. ఒక దీక్ష. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు ఒక్కటై... దేశానికి, ప్రపంచానికి ఆదర్శంగా ఎదగాలి. ఇదే నా కల. ఆ కలను సాకారం చేయడంలో ప్రతి తెలంగాణ బిడ్డ భాగస్వామి కావాలి. మీ అందరి సహకారాన్ని కోరుకుంటూ మీ రేవంత్ రెడ్డి అన్న సందేశాన్ని విడుదల చేశారు.

## కాళేశ్వరంపై రాజ్యసభలో కిషన్‌రెడ్డి, సురేశ్‌రెడ్డిల వాగ్వాదం

మొదటిపేజీ తరువాయి

దిల్లీ: కాళేశ్వరం అంశంపై రాజ్యసభలో బీఆర్ఎస్ ఎంపీ సురేశ్‌రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ చేసిన వ్యాఖ్యలపై సురేశ్‌రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆయన తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అయితే, సురేశ్‌రెడ్డి వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. మేడిగడ్డ పనికిరాకుండా పోవడానికి బీఆర్ఎస్ కారణమని, ఇదే విషయాన్ని నిపుణుల కమిటీ కూడా చెప్పిందన్నారు.

"కాళేశ్వరాన్ని కేసీఆర్ కుటుంబం ఓ ఏటీఎంలా వాడుకుంది. ఇంజినీర్లను కూడా అడగకుండా కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారు. రూ.లక్షకోట్ల ప్రజాధనాన్ని కేసీఆర్ ఇష్టమొచ్చినట్లు ఖర్చు చేశారు. కేసీఆర్‌ను జైల్లో పెడతానన్న సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటివరకు ఏం చేశారు. ఆనాడు 7 మండలాల విలీనానికి కేసీఆర్ ఒప్పుకున్నారు. విలీనం తర్వాత కూడా సోనియాగాంధీ ఇంటికి ఆయన వెళ్లారు" అని కిషన్‌రెడ్డి అన్నారు.

తెలంగాణకు కూడా హామీలు అమలు చేయాలి: సురేశ్‌రెడ్డి

కేసీఆర్ చేసిన పోరాటం వల్లే తెలంగాణ సాకారమైందని సురేశ్‌రెడ్డి అన్నారు. " ప్రాంతాలుగా వేరవుదాం.. అన్నదమ్ముల్లా కలిసుందామని కేసీఆర్ అన్నారు. తెలంగాణ అనుమతి లేకుండానే కొన్ని మండలాలను ఏపీలో కలిపారు. ఏడు మండలాలను ఏపీలో విలీనం చేసేటప్పుడు చర్చ జరగలేదు. తల్లిని చంపి బిడ్డను బతికించారని మోదీ అనేక సార్లు అన్నారు. ఏపీ విభజన బిల్లును పునర్నిర్మాణ బిల్లుగా చేయొద్దు. 12 ఏళ్లుగా తెలంగాణకు కేంద్రం ఎలాంటి సహాయం చేయట్లేదు. కేంద్రం సహకరించకున్నా.. తెలంగాణ అభివృద్ధి చెందుతోంది. విభజన చట్టం ప్రకారం తెలంగాణకు కూడా హామీలు అమలు చేయాలి.

## అమరావతికి చట్టబద్ధత బిల్లు.. రైతుల విజయం: ఎంపీ రేణుకాచౌదరి

మొదటిపేజీ తరువాయి

దిల్లీ: అమరావతికి చట్టబద్ధత బిల్లు రాజ్యసభలో ప్రవేశపెట్టడం ఆ ప్రాంత రైతుల విజయమని కాంగ్రెస్ ఎంపీ రేణుకా చౌదరి అన్నారు. బిల్లుపై నిర్వహించిన చర్చలో ఆమె మాట్లాడారు. " ఏపీ రాజధానిపై 12 ఏళ్లుగా అస్పష్టత ఉంది. దీంతో పెట్టుబడులు వెనక్కి వెళ్లాయి. గత సీఎం మూడు రాజధానుల పేరుతో రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారు. విభజన సమయంలో ఇచ్చిన హామీలను కేంద్ర ప్రభుత్వం నెరవేర్చలేదు. 12 ఏళ్ల తర్వాత కూడా ఆస్తుల పంపకం పూర్తికాలేదు. కేంద్రం ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాల్సిందే. ఇప్పటి వరకు ఎందుకు నెరవేర్చలేదో చెప్పాలి. హామీలు అమలు చేయనందుకు పరిహారం ఇవ్వాలి"అని రేణుకా చౌదరి కోరారు.

## గ్రూప్-1 నియామకాల్లో జోక్యానికి 'సుప్రీం' నిరాకరణ

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ఇటీవల టీజీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 ఉద్యోగ నియామకాల్లో జోక్యం చేసుకునేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకోబోమని స్పష్టం చేసింది. ఈ మేరకు గ్రూప్-1 అభ్యర్థుల పిటిషన్‌ను జస్టిస్ విక్రమ్‌నాథ్ ధర్మాసనం డిస్మిస్ చేసింది. గ్రూప్-1 పరీక్షల్లో అవకతవకలు జరిగాయంటూ పలువురు అభ్యర్థులు ఇంతకుముందు హైకోర్టును ఆశ్రయించారు. మూల్యాంకనంలో తప్పులున్నాయని, నోటిఫికేషన్ రద్దు చేసి.. మళ్లీ పరీక్షలు నిర్వహించాలని కోరారు.

విచారణ చేపట్టిన హైకోర్టు డివిజన్ బెంచ్.. గ్రూప్-1 పరీక్షలో అక్రమాలు కనిపించలేదని తీర్పునిచ్చింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ అభ్యర్థులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తమ వాదనలు పరిగణనలోకి తీసుకోకుండానే హైకోర్టు తీర్పునిచ్చిందని కోర్టుకు వివరించారు. మూడుసార్లు మూల్యాంకనం జరిగిందని టీజీపీఎస్సీ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. అక్రమాలకు తావులేకుండా నియామక ప్రక్రియ చేపట్టినట్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇరువైపులా వాదనలు విన్న న్యాయస్థానం పిటిషన్‌ను డిస్మిస్ చేసింది.

## ఈ విజయం అమరావతి రైతులదే: లోకేశ్



దిల్లీ: ఎన్నికలకు ముందు ఏకైక రాజధాని అమరావతి అని చెప్పిన జగన్.. గెలిచిన ఆర్నెల్లలో మూడు రాజధానుల పేరిట డ్రామా చేశారని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ప్రపంచంలో మూడు రాజధానుల విధానం ఎక్కడా విజయవంతం కాలేదని చెప్పారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలుగు ప్రజలంతా కలిసి హైదరాబాద్‌ను నిర్మించుకున్నారని, అయితే, రాజధాని లేకుండా ఏపీని విభజించారని అన్నారు.

"రాష్ట్రానికి మధ్యలో రాజధాని ఉండాలని అమరావతిని ఎంపిక చేశాం. 2014లో వైకాపా సహా అన్ని పార్టీలూ దీనికి అంగీకరించాయి. రాజధాని కోసం 58 రోజుల్లో 35 వేల ఎకరాల భూమిని రైతులు ఇచ్చారు. వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత రాజధానిగా అమరావతిని కొనసాగించాలంటూ శాంతియుతంగా నిరసన చేస్తున్న రైతులను, మహిళలను దారుణంగా హింసించారు. రైతులు 1,600 రోజులకుపైగా పోరాడారు.

ఏకైక రాజధానిగా అమరావతి ఉంటుందని గత ఎన్నికల్లో మళ్లీ చెప్పాం. 94 శాతం స్ట్రైక్‌రేట్‌తో ప్రజలు విజయాన్ని కట్టబెట్టారు. రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో విశాఖ ఎంపీ గెలిచారు. జగన్ చెప్పిన ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌లోనే మా ఎంపీ గెలిచారు. ప్రజలంతా అమరావతే ఏకైక రాజధాని అని మద్దతు పలికారు. అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదం పొందేందుకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు. బిల్లుకు ఒక్క పార్టీ మినహా అన్ని పార్టీలూ మద్దతు తెలిపాయి. ఈ విజయం అమరావతి రైతులదే" అని లోకేశ్ అన్నారు.

## అమరావతికి చట్టబద్ధతకు థాంక్స్

మొదటిపేజీ తరువాయి

లోక్‌సభ ఆమోదించిన నేపథ్యంలో మంత్రి నారా లోకేశ్ భారత ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. ఐదుకోట్ల మంది ప్రజల ఆకాంక్ష అయిన అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు పూర్తి మెజార్టీతో లోక్‌సభలో ఆమోదం లభించడానికి కృషి చేసిన ప్రధాని మోదీకి లోకేశ్ కృతజ్ఞతలు తెలియజేశారు. గురువారం ఉదయం పార్లమెంట్ హాలులో మంత్రి లోకేశ్ ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. దేశంలో ఉన్న అన్ని పార్టీలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైపు నిలిపి అమరావతికి చట్టబద్ధత కల్పించిన ప్రధాని మోదీకి ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు.లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందిన వెంటనే మంత్రి నారా లోకేశ్ ఆగమేఘాలపై ఢిల్లీ వెళ్లారు. కూటమి పార్టీ ఎంపీలను అభినందించారు. ఉదయం ప్రధానమంత్రి మోదీని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి చూపిన నిబద్ధతను మంత్రి లోకేశ్ ప్రశంసించారు.

## మరోమారు స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

మొదటిపేజీ తరువాయి

న్యూఢిల్లీ,: పసిడి ప్రియులకు శుభవార్త. పశ్చిమాసియా యుద్ధం కారణంగా బంగారం, వెండి ధరలు ఎలా ఉంటాయోనని భయాందోళన చెందుతున్న తరుణంలో మగువలకు తీపికబురు. నిన్నటి రోజున భారీగా పెరిగిన బంగారం, వెండి ధరలు.. కొన్ని గంటల వ్యవధిలోనే భారీగా తగ్గాయి. పెళ్లిళ్లు, శుభకార్యాల సమయంలో భారీ ఊరట లభించింది. తులం గోల్డ్‌పై రూ.1,530 తగ్గగా.. కిలో వెండిపై రూ.5,000 తగ్గింది. తులం గోల్డ్‌పై రూ.1,530 తగ్గడంతో బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,51,420 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల ధరపై రూ.1,400 తగ్గడంతో రూ.1,38,800 దగ్గర అమ్ముడవుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.1,440 తగ్గడంతో రూ.1,13,570 దగ్గర ట్రేడ్ అవుతోంది. సిల్వర్ ధర కూడా భారీ దిగొచ్చింది. గురువారం కిలో వెండిపై ఏకంగా రూ.5,000 తగ్గింది. దీంతో బులియన్ మార్కెట్‌లో కిలో వెండి ధర రూ.2,50, 000 దగ్గర అమ్ముడవుతోంది. హైదరాబాద్, చెన్నైలో మాత్రం కిలో వెండి ధర రూ.2,55,000 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఢిల్లీ, కోల్‌కతా, ముంబై, బెంగళూరులో మాత్రం కిలో వెండి ధర రూ.2,50, 000 దగ్గర అమ్ముడవుతోంది.

## 'అమరావతి బిల్లు' కు రాజ్యసభ ఆమోదం

మొదటిపేజీ తరువాయి

రాజ్యసభలో బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్ ఏపీ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అమరావతికి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ఉంటాయన్నారు. రాష్ట్రపతి ఆమోదంతో అమరావతి చట్టబద్ధత బిల్లు చట్టంగా మారనుంది. మొత్తం 11 పార్టీలకు చెందిన 17 మంది ఎంపీలు ఈ బిల్లుపై చర్చలో పాల్గొనగా.. 10 పార్టీలకు చెందిన ఎంపీలు మద్దతిచ్చారు.

## అజేయమైన శక్తిగా అమరావతి ఆవిర్భావం

మొదటిపేజీ తరువాయి

ఈ చరిత్రాత్మక విజయాన్ని పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా కూటమి పక్షాలు నిర్వహించే సంబరాల్లో జనసేన నాయకులు, కార్యకర్తలు భాగస్వామ్యం కావాలి. ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల ముందు, పార్టీ కార్యాలయాల వద్ద దీపాలు వెలిగించి అమరావతి విజయోత్సవాన్ని జరుపుకోవాలి' అని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. లోక్‌సభ అనంతరం రాజ్యసభలోనూ బిల్లు నెగ్గడంతో రాజధానిగా అమరావతికి ఇక ఎదురులేదని, ఇది ఐదు కోట్ల ఆంధ్రులు గర్వించ దగ్గ శుభపరిణామమని అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు లోక్ సభ అమోదం పొందటంతో రాష్ట్ర ప్రజలందరూ సంతోషంలో ఉన్నారు. వారంతా ఎంతో గర్వించే క్షణాలు. ఈ చట్టబద్ధతతో అమరావతి శాశ్వత రాజధానిగా నిలుస్తుంది. లోక్‌సభలో ఈ బిల్లుకు మద్దతు తెలియజేసిన ఇతర పార్టీలు, ఎంపీలకు ధన్యవాదాలు. అమరావతికి చట్టబద్ధత లభించడం జీర్ణించుకోలేక విషం చిమ్ముతున్నవారికి రాబోయే రోజుల్లో ప్రజలు గొప్ప గుణపాఠం నేర్పిస్తారు.

## మోదీ సంకల్పం సాకారానికి వికసిత్ ఆంధ్ర నిర్మాణం ఆవశ్యకం: లక్ష్మణ్

మొదటిపేజీ తరువాయి

"రాజధాని కోసం సుదీర్ఘంగా పోరాడిన మహిళలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. అమరావతి బిల్లు ఆమోదం కోసం దేశం మొత్తం ఆసక్తిగా ఎదురు చూస్తోంది. తెలుగు వారి కోసం ఆంధ్రరాష్ట్రం రావాలని పొట్టి శ్రీరాములు పోరాడారు. 58 రోజులు నిరాహార దీక్ష చేసినా, నాటి కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించలేదు. ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణాలు త్యాగం చేసిన వ్యక్తి పొట్టి శ్రీరాములు. ఆయన మరణానంతరం ప్రభుత్వం స్పందించి ఆంధ్ర రాష్ట్రం ఇచ్చింది.

దూరదృష్టి గల నాయకుడిగా ఆనాడు హైదరాబాద్ అభివృద్ధికి చంద్రబాబు కృషి చేశారు. అమరావతి రాజధాని సంకల్పం తీసుకొని ముందుకెళ్లారు. ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. రెండు రాష్ట్రాల అభివృద్ధికి ఎన్డీయే కట్టుబడి ఉందని ప్రకటించారు. కానీ, జగన్.. మూడు ముక్కలాట ఆడి రైతులు, మహిళలను ఇబ్బందులకు గురి చేశారు" అని లక్ష్మణ్ అన్నారు.

## పవిత్ర భూమిలో రాజధాని వర్ధిల్లుతుంది: ఆర్. కృష్ణయ్య

మొదటిపేజీ తరువాయి

"రాజధాని అభివృద్ధికి చంద్రబాబు తీవ్రంగా కృషి చేస్తున్నారు. పవిత్ర భూమిలో రాజధాని వర్ధిల్లుతుంది. అందరికీ ఆమోదయోగ్యమైన రాజధానిని అందరూ సమర్థించాలి. తెలుగు రాష్ట్రాలకు కేంద్రం అనేక రకాలుగా నిధులు సమకూరుస్తోంది.

హైదరాబాద్‌ను చంద్రబాబు అభివృద్ధి చేయడం అందరం చూశాం. అమరావతిని అభివృద్ధి చేయాలనే తపన ప్రధాని మోదీకి కూడా ఉంది. బలహీనవర్గాల రాజధానిగా రూపుదిద్దుకుంటుందన్న నమ్మకం ఉంది. అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా చేయడంలో చంద్రబాబు విజయం సాధిస్తారు. అనుకూలమైన ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తే రాష్ట్రానికి చాలా ప్రయోజనకరం. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి సలహాలు, సూచనలు చేయాలని కోరుతున్నా. విశాఖ, విజయవాడ, తిరుపతి వంటి పవిత్ర క్షేత్రాల అభివృద్ధికి ప్రధాని సహకరిస్తున్నారు. రాజధాని అభివృద్ధిని రాజకీయాలకు అతీతంగా చూడాల్సిన అవసరం ఉంది. రాజకీయ కోణంలో చూసి విమర్శలు చేయొద్దని సూచిస్తున్నా" అని కృష్ణయ్య అన్నారు.

# తొగుట మండలంలోని జప్తి లింగారెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశలు

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 03 సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి.

సిద్దిపేట జిల్లా తొగుట మండలంలోని జప్తికింగరెడ్డి పల్లీ కార్యక్రమాల్లో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు..

ఈ సందర్భంగా నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులు బట్టికారి రమ్య బాల నరస గౌడ్, బట్టికారి లావణ్య స్వామి గౌడ్, మంగలి భారతమ్మ గార్లకు శు భాకాంక్షలు తెలియజేశారు..కొత్త ఇంటిలో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.అలాగే గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులను అభినందించారు. ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు కట్టుబడి ఉందని తెలిపారు.. పేదలకు సొంత ఇల్లు కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో పేద ప్రజల మనిషి సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు.ప్రతి అర్హులైన కుటుంబానికి ఇల్లు అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి, తొగుట మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామిసిద్దిపేట జిల్లా..తొగుట మండలంలోని జప్తి లింగారెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు..ఈ సందర్భంగా నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులు బట్టికారి రమ్య బాల నరస గౌడ్, బట్టికారి లావణ్య స్వామి గౌడ్, మంగలి భారతమ్మ గార్లకు శుభాకాంక్షలు తెలియజేశారు..కొత్త ఇంటిలో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.అలాగే గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులను అభినందించారు. ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు కట్టుబడి ఉందని తెలిపారు.. పేదలకు సొంత ఇల్లు కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో పేద ప్రజల మనిషి సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు.ప్రతి అర్హులైన కుటుంబానికి ఇల్లు అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి, తొగుట మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, తోగుట సర్పంచ్ పాగాల శోభ కొండాల్ రెడ్డి గంట రేణుక రవిందర్, ఎల్లారెడ్డిపేట గ్రామ మాజీ సర్పంచ్ బుర అనిత నర్సింలు గౌడ్, సిద్ది శ్రీనకర్ రెడ్డి, పబ్బతి మల్లారెడ్డి, డైరెక్టర్ నారాయణరెడ్డి,తాజా మాజీ సర్పంచ్ చిలివేరి రాంరెడ్డి, ఎన్నం భూపాల్ రెడ్డి, బూస నిరంజన్ రెడ్డి, కూచి మహిపాల్ రెడ్డి, సోలిపేట ప్రసాద్ రెడ్డి, పంది రాజు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉల్లెంగుల సాయికుమార్, సర్పంచ్ బక్క కనకయ్య,ఉప సర్పంచ్ నూనె శ్యామల, వార్డు మెంబర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర మంత్రి బండి సంజయ్ సూచన.

మేకార్తి దినపత్రిక కరీంనగర్ రూరల్ రిపోర్టర్



విజయ్ మోహన్ రెడ్డి నా పేరు చెప్పి కబ్జాలు, అక్రమ దందాలు చేస్తే ఫిర్యాదు చేయండి పైరవీకారులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.అనుమానమొస్తే ఎంపీ కార్యాలయ సిబ్బందికి సమాచారమివ్వండి కరీంనగర్ పార్లమెంట్ ప్రజలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ సూచన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో తన పేరు చెప్పి ఎవరైనా కబ్జాలు, అక్రమ దందాలకు పాల్పడితే తీవ్ర పరిణామాలుంటాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హెచ్చరించారు. ఎవరైనా తన పేరు చెప్పుకుని అక్రమ దందాలు చేస్తూ పంచాయతీలు, సెటిల్ మెంట్ల పేరుతో ఇబ్బంది పెడితే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ప్రజలను కోరారు. ఈ మేరకు బండి సంజయ్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. కొత్తగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు సైతం అట్లాంటి పైరవీకారులపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలకు నిరంతరం సేవ చేస్తూ పార్టీకి మంచి పేరు తెచ్చేలా పని చేసేవారిని ప్రోత్సహిస్తానని, అదే సమయంలో ప్రజలను ఇబ్బంది పెడితే మాత్రం ఉపేక్షించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఇకపై తన పేరు చెబుతూ ఇబ్బంది పెడితే... వెంటనే తన ఎంపీ కార్యాలయ సిబ్బంది దృష్టికి తీసుకురావాలని కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రజలను కోరారు.

# గజ్వేల్, సిద్దిపేటలో ప్రశాంతంగా హనుమాన్ జయంతి వేడుకలు

- పటిష్ట బందోబస్తు మధ్య ముగిసిన శోభాయాత్రలు

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 03 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా హనుమాన్ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక ఉత్సాహంతో నిర్వహించబడ్డాయి. ముఖ్యంగా గజ్వేల్ మరియు సిద్దిపేట పట్టణాలలో భారీ ఎత్తున శోభాయాత్రలు నిర్వహించబడ్డాయి. వేడుకల సందర్భంగా ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిశాయి. ముందస్తు ప్రణాళికతో పోలీసులు విస్తృతంగా బందోబస్తు ఏర్పాటు చేసి, శాంతి భద్రతలను సమర్థంగా నిర్వహించారు. శోభాయాత్రల కారణంగా సాధారణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్‌ను సక్రమంగా మళ్లించడం జరిగింది. ర్యాలీలు సాగిన మార్గాల్లో విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించారు.శాంతి భద్రతలను కాపాడటంలో సహకరించిన ఉత్సవ కమిటీ సభ్యులు, పోలీస్ సిబ్బంది మరియు ప్రజలకు కమిషనర్ ఆఫ్ పోలీస్ రష్మీ పెరుమాళ్, ఐపిఎస్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# తెలంగాణ సాయుధ పోరాటంలో దొడ్డి కొమురయ్య సేవలు మరువలేనివి

- కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు.

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 03 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, తెలంగాణ తొలి అమరుడు కామ్రేడ్ దొడ్డి కొమురయ్య సేవలు మారువలేనివని కురుమ సంఘం నాయకులు అన్నారు. శుక్రవారం దొడ్డి కొమురయ్య 99వ జయంతిని పురస్కరించుకుని అంగడి బజారులో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం నాడు సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దొడ్డి కొమురయ్య ముందుండి నడిచారని, నిజాం రజాకార్ల ఆగడాలు, అకృత్యాలకు వ్యతిరేకంగా పోరాడి రజాకార్ల తుపాకీ తూటాలకు నేలకొరిగిన గొప్ప వీరుడు, తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని వారి సేవలను కొనియాడారు. దొడ్డి కొమురయ్య సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని, ట్యాంక్ బండుపై వారి విగ్రహాన్ని ఏర్పాటు చేసి సుందరీకరణ చేయాలని పేర్కొన్నారు. దొడ్డి కొమురయ్య జయంతిని రాష్ట్ర ప్రభుత్వం నేడు రవీంద్ర భారతిలో అధికారికంగా నిర్వహించడం సంతోషకరమని ఉన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం రాష్ట్ర నాయకులు అందె నాని బాబు, మీస సత్యనారాయణ,అందె బీరయ్య, అందె అశోక్, రాంపూర్ సర్పంచ్ శెట్టె కొమురయ్య, కామల్ల అనిల్ కుమార్, మీస పార్వతి, ఈరి భూమయ్య, జంగిలి యాదగిరి, మీస పార్వతి, గౌండ్ల శ్రీనివాస్, సూర్ణ శ్రీకాంత్, నంగి కనకయ్య,శెట్టె కర్ణాకర్, నంగి చంద్రం, నియోజకవర్గ పునరుద్ధరణ కమిటీ కన్వీనర్ కాటం సంజీవయ్య, పుర్మ ఆగంరెడ్డి, ఆడెపు చంద్రయ్య, భూమిగారి మనోహర్, బుట్టి భిక్షపతి, పోలోజు వెంకటాద్రి, పచ్చిమడ్ల వెంకటయ్య, మిట్టపల్లి నర్సిరెడ్డి,గోమారపు నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గూటికి తాళ్లపల్లి సర్పంచ్ నీల ప్రభాకర్ .

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 03 సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి.

తెలంగాణ రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారు ప్రవేశపెట్టిన ప్రజాహిత పథకాలకు ఆకర్షితులై, దుబ్బాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలపాటుకు తోడ్పడుతూ తాళ్లపల్లి గ్రామ సర్పంచ్ నీల ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారి ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పి ఆత్మీయంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా తాల్లపల్లి గ్రామ సర్పంచ్ నీల ప్రభాకర్ మాట్లాడుతూ దుబ్బాకలో కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకూ ప్రజల మద్దతు పెరుగుతోందని, నీల ప్రభాకర్ చేరికతో పార్టీ మరింత శక్తివంతమై విజయదిశగా దూసుకెళ్తుందని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, దుబ్బాక మరియు మిరుదొడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్లు కొంగరి రవి, బొమ్మర సంయుక్త శ్రీధర్, జిల్లా కార్యదర్శి ఏలూరు కమలాకర్, బేగంపేట గ్రామ సర్పంచ్ అన్నబోయిన చంద్రశేఖర్, తాళ్లపల్లి ఉప సర్పంచ్ పాతూరి నవీన్ గౌడ్, నగరం ఉప సర్పంచ్ జీడిపల్లి రమేష్, మండల జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సోలిపేట ప్రసాద్ రెడ్డి,ఉపాధ్యక్షులు ముత్తంగి భూమయ్య, జంఓగపల్లి ఉపసర్పంచ్ రామగుల్ల స్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, సీనియర్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు..



# అక్బర్ పేట భుంపల్లి మండలం తాళ్లపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం.



మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 03ఎం సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి.

తాళ్లపల్లి గ్రామానికి చెందిన గొడుగుపల్లి స్వామి గారి ఇందిరమ్మ నూతన గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్, దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, దుబ్బాక మరియు మిరుదొడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్లు కొంగరి రవి, బొమ్మర సంయుక్త శ్రీధర్, జిల్లా నాయకులు సోలిపేట ప్రసాద్ రెడ్డి, తాళ్లపల్లి గ్రామ సర్పంచ్ నీల ప్రభాకర్, బేగంపేట గ్రామ సర్పంచ్ అన్నబోయిన చంద్రశేఖర్, తాళ్లపల్లి ఉప సర్పంచ్ పాతూరి నవీన్ గౌడ్, నగరం ఉప సర్పంచ్ జీడిపల్లి రమేష్, మండల ఉపాధ్యక్షులు ముత్తంగి భూమయ్య, జంగపల్లి ఉపసర్పంచ్ రామగుల్ల స్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు మృతి

మేకార్తి దినపత్రిక కరీంనగర్ టౌన్ రిపోర్టర్, మంద జయ ప్రకాష్ రెడ్డి.ఏప్రిల్ 03.



02:04:2026 రోజున రాత్రి అందాజా 10:15 నిమిషముల సమయంలో సయ్యద్ అత్యాబ్ 21 సంవత్సరములు, అజ్మత్పురా కరీంనగర్ నివాసి మరియు అతని స్నేహితులు అబ్దుల్ రహమాన్, 19 సంవత్సరంలో వయసు మరియు అద్నాన్ అబ్రార్ నలుగురు కలిసి స్విఫ్ట్ డిజైర్ కారు నడుపుచు హౌసింగ్ బోర్డ్ కాలనీ వైపు నుండి బొమ్మకల్ బైపాస్ రోడ్డు వైపు వెళ్లుచుండగా వీ కన్వెన్షన్ దగ్గరలో బొమ్మకల్ ఎదురుగా ఒక లారీ ఆపియుండగా కారు నడుపుతున్న అత్యబ్ వేగంగా నడుపుతూ అదుపుతప్పి ఎదురుగా ఉన్న లారీని ఢీకొనగా కారు లోని నలుగురికి తీవ్ర గాయాలు కాగా వెంటనే సయ్యద్ అత్యాబును చల్మడ ఆసుపత్రికి మరియు మిగతా ముగ్గురిని ప్రభుత్వ ఆసుపత్రి కరీంనగర్ కు తరలించగా రాత్రి 11 గంటల సమయంలో తన కుమారుడు సయ్యద్ అత్యాబ్ మరణించినట్లుగా డాక్టర్లు తెలిపినారు మరియు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న అబ్దుల్ రహమాన్ రాత్రి అందాజా ఒంటి గంట సమయంలో మరణించినట్లు డాక్టర్లు తెలిపినారు మరియు అద్నాన్ అబ్రార్లు ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు ఇట్టి విషయమును మృతుల కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని ప్రభుత్వాసుపత్రిలో మృతుల శవములను శవ పరీక్ష జరిపించి వారి కుటుంబ సభ్యులకు అప్పగించనైనది మరియు ఇట్టి రోడ్డు ప్రమాదం జరిగిన ప్రదేశమును కరీంనగర్ సిపి గారైన గౌస్ అలం మరియు రూరల్ ఏసిపి విజయ్ కుమార్ పరిశీలించినారు మృతులైన సయ్యద్ అత్యాబ్ బీటెక్ మరియు అబ్దుల్ రెహమాన్ గాయపడిన ఇద్దరు బీటెక్, ఇంటర్మీడియట్ చదువుతున్నారు ఏ నిరంజన్ రెడ్డి ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కరీంనగర్ రూరల్ పిఎస్

# కొత్త పెన్షన్ల పై తెలంగాణ ప్రభుత్వం తీపికబురు.

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ అక్కన్నపేట్ .భూంపల్లి మండల్ రిపోర్టర్ బాస బాలకిషన్.

తెలంగాణ రాష్ట్రంలో పెన్షన్ల కోసమే ఎదురుచూస్తున్న వారికి ప్రభుత్వం శుభవార్త తెలిపింది 2026 27 ఆర్థిక సంవత్సరంలో చేయూత పథకం కింద మరో రెండు లక్షల మందికి కొత్త పెన్షన్లు మంజూరు చేయనున్నది. ఈ నిర్ణయానికి బడ్జెట్లో నిధులు కూడా కేటాయించింది రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2న ఉంచి ఈ కొత్త పెన్షన్ల పంపిణీ ప్రారంభమయ్యే అవకాశం ఉంది ప్రస్తుతం రాష్ట్రంలో ఇప్పటికే 42 లక్షలపైగా పెంచి పొందుతూ ఉండంగా మరి కొంతమందికి అరవల్లిగాఅర్హులుగా చేర్చనున్నారు.

# గరుడ వాహనంపై.. సీతారామచంద్రస్వామి ఊరేగింపు

- స్వామి వారిని దర్శించుకున్న నాస్కబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు



మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 3 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలు నేత్రపర్వంగా సాగుతున్నాయి. గురువారం రోజు స్వామివారి ఉత్సవ మూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి గరుడ రథోత్సవం పై వాహనంపై పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు.

భాజా భజంత్రీ లు మంగళ వాయిద్యాలు భక్తుల రామనామ స్మరణతతో స్వామి వారిని ఊరేగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాస్కబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు తో పాటు, సెస్ డైరెక్టర్ నారాయణరావు, దర్శించుకుని స్వామివారి ఆశీర్వాదం పొందారు అనంతరం మహిళలు మంగళ హారతులతో పెద్ద ఎత్తున స్వామివారికి స్వాగతం పలికారు, ఆలయ చైర్మన్ మల్లు గారి నర్సా గౌడ్ మాట్లాడుతూ, బ్రహ్మోత్సవాల్లో భాగంగా గరుడ రథోత్సవంనికి చుట్టుపక్కల గ్రామాల నుండి కాకుండా వివిధ జిల్లాల నుండి భక్తులుహాజరయ్యే భక్తజనానికి అన్ని విధాల ఏర్పాటు చేశామని, ప్రజలందరూ స్వామివారిని దర్శించుకుని, స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు, అంతేకాకుండా స్వామివారికి యువసేన 99 రోజు అసోసియేషన్ వారి తరఫున పులిహోర వితరణ, మజ్జిక, వితరణ చేసిన పార్థసారథి శర్మ పంతులు, జోగయ్య గారి వంశీ, హరీష్, మురళి, త్రాగునీరు అందించిన చేరాల రాజా గౌడ్ చేసినందుకుగాను స్వామి వారి ఆశీస్సులు ఉంటాయని తెలిపారు, రేపు జరగబోయే రథోత్సవంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా తెలిపారు,

# వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సేవలే లక్ష్యం

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 03 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

ఎస్ఈ బి . బిక్షపతి గారి ఆదేశాల మేరకు గంభీరావుపేట మండలంలోని ముస్తాబాద్ సెక్షన్ కార్యాలయంలో శుక్రవారం విద్యుత్ ఉద్యోగులు, ఓ అ ఎం సిబ్బందితో వేసవి కార్యాచరణ, వ్యవసాయ సర్వీసుల మంజూరు, విద్యుత్ భద్రతపై సిరిసిల్ల డివిజన్ ఇంజనీర్ శ్రీ అంజయ్య సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ ఇంజనీర్ అంజయ్య మాట్లాడుతూ, వినియోగదారులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సేవలు అందించడం సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ముఖ్యంగా వేసవి కాలంలో లోడ్ పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని



ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యాన్ని పెంచడం, ప్రమాదభరితంగా ఉన్న లైన్లను గుర్తించి మరమ్మతులు చేయడం, వంగిన విద్యుత్ స్థంభాలను తక్షణమే మార్చడం వంటి చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పనులు నిర్వహించే ప్రతి ఉద్యోగి భద్రతా నిబంధనలు కచ్చితంగా పాటించాలని, హెల్మెట్, హ్యాండ్ గ్లౌజ్, ఎర్త్ రాడ్ వంటి భద్రతా పరికరాలు లేకుండా ఎట్టి పరిస్థితుల్లోనూ పనులు చేయరాదని స్పష్టం చేశారు. అదేవిధంగా గ్రామీణ వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు పెండింగ్‌లో ఉన్న సేవలను త్వరితగతిన విడుదల చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గంభీరావుపేట ఏ.డి.ఈ శ్రీనివాస్ , ఏ.ఈ విష్ణు తేజ , ఓ అ ఎం సిబ్బంది ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**లద్నూర్ లో కనువిప్పు కళాబృందం అవగాహన.**

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 03 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

సిద్దిపేట జిల్లా కలెక్టర్ మరియు జిల్లా పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాల్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ తెలంగాణ సాంస్కృతిక సారధి సంయుక్త ఆధ్వర్యంలో గురువారం రాత్రి మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధి లద్నూర్ గ్రామంలో కనువిప్పు సారధి కళాబృందం ద్వారా ప్రజలను చైతన్య పరచగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గ్రామ సర్పంచ్ కాసర్ల కనకరాజు హాజరై మాట్లాడుతూ సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలని మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని బ్యాంకు అధికారులు అని ఫోన్ చేస్తే నమ్మవద్దు అని అకౌంట్ డీటెయిల్స్ పర్సనల్ గుర్తుతెలియని వ్యక్తులకు షేర్ చేయవద్దు అని ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. యువత బెట్టింగ్ లకు పాల్పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని ఆన్లైన్ గేమ్స్ ఆడి మీరు మీ కుటుంబాలను రోడ్డున పడవేయవద్దని కోరారు. చిన్న చిన్న విషయాలకు ఆత్మహత్య చేసుకుని జీవితాలు నాశనం చేసుకోవద్దు అని మరియు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ప్రతి ఒక్కరు హెల్మెట్ వాడాలని సూచించారు, యువత గంజాయి ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడొద్దని విలువైన జీవితాలు ఆగం చేసుకోవద్దని



కోరారు, తల్లిదండ్రులు వారి పిల్లలకు బాధ్యత నేర్పించాలని ప్రజలు మూఢనమ్మకాలను వీడాలని శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఏదైనా సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 100 కు ఫోన్ చేయాలని ప్రజలను కోరారు, ఈ కార్యక్రమంలో సిద్దిపేట పోలీస్ కనువిప్పు బృందం, బాలు, రాజు, సాంస్కృతిక సారధి టీం లీడర్, పిల్లిట్ల శ్యామ్ సుందర్, సారధి కవి గాయకులు పిన్నింటి రత్నం, సనువాల కనుకయ్య, పన్నీరు శ్రీనివాస్, ఎల్ల సిద్దులు, తండ బిక్షపతి, తదితరులు ప్రజలకు అవగాహన కల్పించారు.

# ధర్మాజీపేట్ లో సిఎం చెక్కు పంపిని



మేకార్తి దినపత్రిక అక్బర్పెట్ భూంపల్లి మండల్ రిపోర్టర్ బాస బాలకిషన్

దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని ధర్మాజీపేట 7వ వార్డ్ లో గల కోత్తోల్ల మహంకాళి కి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు 21000తీం లను వార్డ్ కౌన్సిలర్ గోవిందుగారి శోభారాణి విష్ణువర్ధన్ రెడ్డి గారు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దివిటి కనకయ్య, సీనియర్ నాయకులు దివిటి రాజు, సాయిని గణేష్, వడ్ల పెంటమ్మ, పోచయ్య, రాజేశం మల్లేశం, తదితరులు పాల్గొన్నారులి

# ఆత్మీయులు ఖణజజ బ్యాంక్ బ్రాంచ్ అవునూర్ మేనేజర్, శ్రీ భాయీ రఘునాథ్ శర్మ పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు శ్రీ రెడ్డబోయిన గోపి పాల్గొన్నారు

మేకార్తి దినపత్రిక కరీంనగర్ టౌన్ రిపోర్టర్, మంద జయ ప్రకాష్ రెడ్డి. ఏప్రిల్ 03.

ఈ సందర్భంగా గోపి రఘునాథ్ శర్మ సేవలను కొనియాడుతూ, బ్యాంకింగ్ రంగంలో ఆయన చేసిన కృషి అభినందనీయం అని పేర్కొన్నారు. అనేక సంవత్సరాల పాటు నిజాయితీగా, బాధ్యతతో విధులు నిర్వహించి ప్రజల విశ్వాసాన్ని సంపాదించారని తెలిపారు. భవిష్యత్తులో ఆయన ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. తదనంతరం శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, బ్యాంకు సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు



# గాయత్రి పాఠశాల పిల్లల స్నాతకోత్సవం.



మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 03 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

చేర్యాల పట్టణ కేంద్రంలో గాయత్రి పాఠశాలలో పిల్లల స్నాతకోత్సవం పట్టభద్రులవడం అనే కార్యక్రమం ఘనంగా జరిగింది. దీనిలో భాగంగా పాఠశాల ప్రిన్సిపల్ అక్బర్ అలీ అప్పర్ కిండర్ గార్డెన్ యూకేజీ విద్యార్థినీ విద్యార్థులు ఫస్ట్ క్లాస్ కు వెళ్తున్న పట్టాను అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు తమ స్థాయి చదువును దాటి ఉన్నత చదువుల ప్రయత్నంగా పట్టా పొందినారని ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సూచనలు అనుభవజ్ఞుల అడుగుజాడలలో నడుస్తూ వారి జీవితాన్ని తీర్చిదిద్దుకోవాలని ఉన్నత స్థాయి పదవులను పొందాలని పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయ బృందం స్వాతి కృష్ణమూర్తి యాదగిరి కనకయ్య మనీ సంతోషి ప్రమీల లలిత నజుమా పరమేశ్వరి అరుణ లావణ్య నాగరాజు రాజేశ్వరి రవీందర్ రెడ్డి ఆయాలు భవాని మమత సుదర్శన్ అమరేందర్ మరియు పాఠశాల పోషకులైనటువంటి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు.

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 03 సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి.

**ముఖ్యఅతిథిగా హాజరైన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి.**

అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి లబ్ధిదారులు బేల్దారి స్వామి మరియు దేవుని లలిత ల ఇందిరమ్మ ఇండ్లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు గృహం అనేది కేవలం ఓ నివాసం మాత్రమే కాకుండా గౌరవప్రదమైన జీవనానికి పునాది అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని అత్యున్నత ప్రాధాన్యతగా తీసుకుని, ప్రతి అర్హుడికి ఇల్లు అందించేందుకు కట్టుబడి ఉందని



స్పష్టం చేశారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన పేదల సమస్యలను పరిష్కరించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు గ్రామ స్థాయికి చేరేలా కృషి చేస్తూ, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం స్థానికంగా ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరు కమలాకర్, దుబ్బాక మరియు మిరుదొడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్లు కొంగరి రవి, బొమ్మర సంయుక్త శ్రీధర్, జిల్లా నాయకులు సోలిపేట ప్రసాద్ రెడ్డి, అక్బర్ పేట సర్పంచ్ మండల కుమార్, తాళ్లపల్లి గ్రామ సర్పంచ్ నీల ప్రభాకర్, బేగంపేట గ్రామ సర్పంచ్ అన్నబోయిన చంద్రశేఖర్, అక్బర్ పేట ఉపసర్పంచ్ తిప్పనబోయిన విజయ్, తాళ్లపల్లి ఉప సర్పంచ్ పాతూరి నవీన్ గౌడ్, నగరం ఉప సర్పంచ్ జీడిపల్లి రమేష్, మండల ఉపాధ్యక్షులు ముత్తంగి భూమయ్య, జంగపల్లి ఉపసర్పంచ్ రామగుల్ల స్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా గుడ్ ఫ్రైడే.

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 03 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



జనగావ్ ఎక్స్ రోడ్స్‌లోని సెంటెనరీ బాప్టిస్ట్ చర్చి, యేసు క్రీస్తు త్యాగాన్ని స్మరించుకుంటూ, ఉగ్రహపురాలో ఒక గంభీరమైన గుడ్ ఫ్రైడే ఆరాధనను జరుపుకుంది. సంఘం ఒక ప్రత్యేక ఆరాధన కోసం సమావేశమై, లెంట్ కాలంలోని 40 రోజుల ప్రార్థనలు, బైబిల్ వాక్యాలు మరియు సాక్ష్యాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమం విశ్వాసం, నిరీక్షణ మరియు విమోచనను శక్తివంతంగా గుర్తుచేసింది. ఈ ఆరాధన, గుడ్ ఫ్రైడే యొక్క నిజమైన స్ఫూర్తిని చాటుతూ, ప్రార్థన మరియు ధ్యానం ద్వారా సమాజాన్ని ఏకం చేసింది.

# మహిళా సాధికారతకు చేదోడుగా ఉచిత బస్సు సౌకర్యం:

- పేద కుటుంబాల ఉపాధికి ఊతమిచ్చిన ఉచిత ప్రయాణం
- ఆర్థిక స్వాలంబన దిశగా మహిళల అడుగులు
- శ్రమశక్తికి వెన్నుదన్నుగా నిలుస్తున్న ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం
- ప్రతిరోజూ 35 లక్షల మంది మహిళలకు లబ్ధి
- రాష్ట్రవ్యాప్తంగా 290 కోట్లకు చేరిన జీరో ఛార్జీ టికెట్లు
- ఉచిత ప్రయాణంతో మహిళలకు రూ. 10,000 కోట్ల ఆదా
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు

మేకార్తి దినపత్రిక





కొత్తగూడెం : మహిళా సాధికారతకు చేదోడుగా ఉచిత బస్సు సౌకర్యం ఎంతగానో తోడ్పడుతుందని, ఈ పథకం పేద కుటుంబాల ఆర్థికాభివృద్ధికి బాటలు వేసిందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికల హామీ ఆరుగ్యారెంటీల్లో భాగంగా మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిన నేపథ్యంలో, గురువారం కొత్తగూడెం ఆర్టీసీ బస్టాండు ఆవరణలో '99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం మహిళల ఆర్థిక స్వాలంబన దిశగా గొప్ప అడుగు అని, నిత్యం కష్టపడే శ్రమశక్తికి ఇది వెన్నుదన్నుగా నిలుస్తుందని ఆయన కొనియాడారు. ఈ సౌకర్యం వల్ల మహిళలు తమ పనుల నిమిత్తం ప్రయాణించేటప్పుడు ఛార్జీల భారం తగ్గి, ఆ మొత్తాన్ని కుటుంబ అవసరాలకు వినియోగించుకుంటున్నారని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు కూడా ఈ పథకం ఎంతగానో దోహదపడుతుందని, నిత్యం విధులకు వెళ్లే వారికి ఇది పెద్ద ఊరటనిస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రతి రోజూ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 35 లక్షల మంది మహిళలు ఈ ఉచిత బస్సు సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నారని వివరించారు. ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 290 కోట్ల జీరో ఛార్జీ టిక్కెట్లు నమోదయ్యాయని, దీనివల్ల మహిళలకు సుమారు రూ. 10,000 కోట్ల మేర ప్రయాణ ఖర్చులు ఆదా అయ్యాయని వెల్లడించారు. ఈ పథకం మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపిందని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత మహిళలకు మార్కెటింగ్, ఇతర ఉపాధి పనులకు వెళ్లేందుకు ఇది ఒక వరమని ఆయన పేర్కొన్నారు. ప్రజాపాలనలో భాగంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం మరింత కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఉచిత ప్రయాణాన్ని వినియోగించుకొని లబ్ధిపొందిన పలువురు మహిళలను ఎమ్మెల్యే శాలువాలు, పూలమాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర నాయకులు కందుల భాస్కర్, వంగ వెంకట్, డిపో మేనేజర్ రాజ్య లక్ష్మి, డిప్యూటీ సూపరింటెండెంట్ విజయలక్ష్మి, సిబ్బంది వై నాగేశ్వర్ రావు, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ డంపింగ్ యార్డ్ రద్దు చేయాలి సీఎంకు లేఖ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అఖిలపక్ష కమిటీ, హుజురాబాద్ ప్రాంత ప్రజల వినతి

మేకార్తి దినపత్రిక



హుజురాబాద్ పరిసర ప్రాంతంలో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్‌ను రద్దు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. సిర్సపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గత ప్రభుత్వ కాలంలో ప్రజల అభిప్రాయానికి భిన్నంగా ఈ డంపింగ్ యార్డ్ ఏర్పాటు కోసం భూమి కేటాయించారని తెలిపారు. సర్వే నంబర్ 496లో 23.20 గుంటలు, సర్వే నంబర్ 270లో 1.20 గుంటలు కలిపి మొత్తం 25 ఎకరాలు ఈ ప్రాజెక్ట్‌కు కేటాయించినట్లు వెల్లడించారు.కరీంనగర్, వరంగల్ తదితర మున్సిపాలిటీల నుంచి చెత్త, వ్యర్థాలను తీసుకువచ్చి ఈ డంపింగ్ యార్డ్ అండ్ ఎనర్జీ ప్లాంట్‌లో వేయడం జరగనుందని పేర్కొన్నారు. అయితే హుజురాబాద్ పరిసర ప్రాంతాల్లో దాదాపు 50 వేల మందికి పైగా ప్రజలు నివసిస్తున్నారని, ఈ వ్యర్థాలను కాల్చడం వల్ల గాలి కాలుష్యం పెరిగి ప్రజలు అనేక రోగాల బారిన పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.డంపింగ్ యార్డ్ వ్యతిరేక అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో గత పది రోజులుగా నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయని, ప్రతి రోజు వేలాది మంది ప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసనలు వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.ప్రజల ఆరోగ్యాన్ని, అభిప్రాయాన్ని గౌరవించి డంపింగ్ యార్డ్‌ను వెంటనే రద్దు చేస్తూ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని హుజురాబాద్ ప్రాంత ప్రజలు ముఖ్యమంత్రిని వేడుకుంటున్నారు.

# ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ద్యేయం

- రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల
- ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక గ్రామసభల్లో పాల్గొన్న కొత్వాల

మేకార్తి దినపత్రిక

ప్రజాసంక్షేమమే ద్యేయంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు చేపడుతున్నదని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక (99 రోజుల కార్యాచరణ ప్రణాళిక) లో భాగంగా గురువారం పాల్వంచ మండలం పరిధిలోని నాగారం, బసవతారక కాలనీలలో జరిగిన గ్రామ సభలలో కొత్వాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా బసవతారక కాలనీ గ్రామ సభలో కొత్వాల మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంఅన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా అభివృద్ధి చేపడుతున్నదన్నారు. లిఆరు గ్యారంటీలలో రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం, మహాళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలు గ్యాస్ సబ్సిడీ పథకం, సన్న రకం ధాన్యం కొనుగోలుకు క్వింటాకు 500 రూపాయలు బోనస్, 200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు, త్వరలో కొత్త పెన్షన్ ల పంపిణి, కొత్త రేషన్ కార్డుల పంపిణి, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ల మంజూరు వంటి పథకాలు ప్రజలకు అందిస్తున్నదని కొత్వాల అన్నారు. త్వరలో ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకం, ఇంటర్మీడియట్ వరకు అల్పాహారం పథకం, మధ్యాహ్న భోజన పథకం వంటి పథకాలు చేపట్టబోతున్నదన్నారు. ప్రజలు కాంగ్రెస్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమాల్లో ఎం డి ఓ నారాయణ,



బసవతారక కాలనీ సర్పంచ్ జర్పుల కాశమ్మ, ఉప సర్పంచ్ భాగ్యమ్మ, నాగారం సర్పంచ్ దారావత్ స్వప్న, ఉప సర్పంచ్ రంజిత్, స్పెషల్ ఆఫీసర్, మిషన్ భగీరథ ఏ ఈ మహేశ్వరీ, పంచాయతీ కార్యదర్శి అజ్మీరా రాంబాబు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న గౌడ్, చల్లా వెంకన్న, జర్పుల వెంకన్న, వార్డు సభ్యులుతదితరులు పాల్గొన్నారు.

# వార్డుసభను కౌన్సిలర్ ఇంట్లో నిర్వహించడం చట్ట విరుద్ధం

- యూత్ కాంగ్రెస్ నేత బుడిగె శ్రీకాంత్

మేకార్తి దినపత్రిక



యూత్ కాంగ్రెస్ జమ్మికుంట అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్, మున్సిపల్ చట్టం ప్రకారం వార్డు సభలు తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలలు, వార్డు సమీక్షా కేంద్రాలు వంటి బహిరంగ ప్రదేశాల్లో నిర్వహించబడాలి అని తెలిపారు.
శ్రీకాంత్ మాట్లాడుతూ, జమ్మికుంట మున్సిపాలిటీ 9వ వార్డు కౌన్సిలర్ పొనగంటి రాము ఇంట్లో వ్యక్తిగత స్థలంలో వార్డుసభను నిర్వహించడం వల్ల పారదర్శకత లేకుండా, ప్రజల హక్కులు దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు. "వార్డుసభలో ప్రజలు స్వేచ్ఛగా పాల్గొని తమ సమస్యలను తెలియజేయగలిగే అవకాశం ఉండాలి. ఇలాంటి వ్యక్తిగత స్థలంలో సమావేశాలు నిర్వహించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని" ఆయన అన్నారు.అతని అభిప్రాయంలో, వార్డుసభలు రాజకీయేతర, అందరికీ సులభంగా చేరగల ప్రభుత్వ భవనాల్లో, పాఠశాలల్లో, కమ్యూనిటీ హాళ్లలో నిర్వహించబడాలి. ఇది అభివృద్ధి ప్రక్రియలో మొదటి అడుగుగా ఉండాలి. చట్టపరంగా సరైన ప్రదేశంలో సభలు జరగకపోవడం కౌన్సిలర్ పై వెంటనే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, మరియు తిరిగి చట్టబద్ధంగా సభను ఏర్పాటు చేయాలని ప్రజలకు సూచించారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన :మంత్రి అడ్లూరి.

గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.

మేకార్తి దినపత్రిక



జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణ శివారులో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ధర్మపురి పట్టణానికి చెందిన ముగ్గురు యువకులు మరణించగా మృతుల కుటుంబాలను గురువారం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జగిత్యాల జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో మృతుల కుటుంబాలను పరామర్శించారు.ఈ సందర్భంగా ప్రమాదం జరిగిన తీరును పోలీసులను అడిగి తెలుసుకున్నారు. ముగ్గురు యువకుల కుటుంబాలను మంత్రి పరామర్శించి ఓదార్చారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున ఆదుకుంటామని మంత్రి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మంత్రి పోలీసులకు అధికారులకు సూచించారు.ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న బాధితులను మంత్రి లక్ష్మణ్ కుమార్ పరామర్శించారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని మంత్రి ఆసుపత్రి వైద్యులను ఆదేశించారు. మంత్రి వెంట జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్ తో పాటు ధర్మపురికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# శ్రీ. సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు

- ముఖ్య అతిథులుగా పాల్గొన్న అదనపు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్

మేకార్తి దినపత్రిక



కొత్తగూడెం :గురువారం నాడు శ్రీ సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ వర్ధంతిని పురస్కరించుకొని అదనపు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ మీటింగ్ హాల్ ఐ.డి.ఒ.సి. భద్రాద్రి కొత్తగూడెం నందు ఉ॥11:00 ని॥లకు కార్యక్రమము ఏర్పాటు చేసినారు. శ్రీ. సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ చిత్రపటమునకు పూల మాలను వేసి కార్యక్రమమును ప్రారంభించినారు, తదుపరి శ్రీ సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ జీవిత చరిత్ర మన పిల్లల, భావితరాల వారికి తెలియజేయాలని కులవృత్తిని ప్రోత్సహకరంగా సాగే సూచనలు చేయడం జరిగినది. ప్రభుత్వం అందించే.ఫలాలను గ్రామ స్థాయి వరకు సమాచారం అందించాలని తెలియజేసినారు. ఈ కార్యాక్రమంలో బండి రాజుగౌడ్ ,బుర్ర ధన్రాజ్ కమ్మగారని శంకర్ గౌడ్ ,పాసినివెంకన్నగౌడ్ ,బొమ్మగాని రమేష్ గౌడ్ ,లక్ష్మీనారాయణ గౌడ్ ,సరేష్ గౌడ్ ,శ్రీమతి పి. విజయలక్ష్మి, కన్వీనర్ /జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి, కార్యాలయ సిబ్బంది కార్యాక్రమంలో పాల్గొన్నారు. తదుపరి పలువురు బి.సి. నాయకులు ప్రసంగించినారు,

# కరీంనగర్‌లో లయన్స్ కంటి ఆసుపత్రికి కొత్త ట్రస్ట్ బోర్డు

- రేకుర్తి కేంద్రంగా సేవల విస్తరణకు సంకల్పం





మేకార్తి దినపత్రిక

కరీంనగర్ రేకుర్తి ప్రాంతంలో సేవలందిస్తున్న లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ డా. భాస్కర్ మదేకర్ చారిటబుల్ కంటి ఆసుపత్రికి కొత్త ట్రస్ట్ బోర్డు సభ్యులను నియమించారు.ట్రస్ట్ బోర్డు చైర్మన్‌గా ప్రకాష్ హోల్లా, కార్యదర్శిగా ఇంజినీర్ కోల అన్నారెడ్డి, ఖజాంచీగా బొమ్మ పవన్ కుమార్, ఉపాధ్యక్షుడిగా చిదుర సురేష్ నియమితులయ్యారు. కార్యవర్గ సభ్యులుగా కొండ వేణు మూర్తి, డా. టి. మురళీధర్ రావు ఉన్నారు.ఈ సందర్భంగా ట్రస్ట్ బోర్డు సభ్యులు మాట్లాడుతూ, పేద అవసరమైన వర్గాలకు నాణ్యమైన కంటి వైద్య సేవలను తక్కువ ఖర్చుతో అందించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.ఆసుపత్రి ద్వారా మరిన్ని ఉచిత కంటి పరీక్షా శిబిరాలు నిర్వహించడం, గ్రామీణ ప్రాంతాల్లో సేవలను విస్తరించడం, కంటి ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం లక్ష్యంగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు.లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు నూతన ట్రస్ట్ బోర్డుకు అభినందనలు తెలియజేసి, వారి నాయకత్వంలో సేవా కార్యక్రమాలు మరింత విస్తరిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# 30 అడుగుల రోడ్డు కొరకు సారపాక మేజర్ గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ కి వినతి పత్రం

మేకార్తి దినపత్రిక

బూర్గంపాడు మండలం సారపాక గ్రామ పరిధిలోని రామభద్ర ఐటిఐ కాలేజీ వద్ద నుండి గాంధీనగర్ కాలనీకి వెళ్లే బిటి రోడ్డు వేయించడం కోసం గ్రామసభలో సారపాక గ్రామపంచాయతీ కార్యదర్శి మహేష్ సమక్షంలో ప్రత్యేక అధికారి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ 30 అడుగుల నిర్మాణం జరిగితే విద్యార్థుల కి రైతులకు మూడు కాలానిల ప్రజలకు ఎంతో సౌకర్య వంతంగా ఉంటుంది రోడ్డు కోసం గతంలో కూడా ఐటీడీఏ పీవో కి కూడా రోడ్డు కోసం పలుమార్లు వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఇప్పటికైనా సంబంధిత అధికారులు రోడ్డు నిర్మాణం చేపట్టవలసిందిగా కోరుతూ చుక్కపల్లి బాలాజీ బిజెపి జిల్లా నాయకులు పేరాల శ్రీనివాస్ సిపిఐ జిల్లా నాయకులు



PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com